



## గుళ్ళపల్లి సుందరమ్మ

ఆవిడొక అనాథ. అయితే ఆ ఊరి వారంతా ఆవిణ్ణి సనాథవే అనుకోడం.

సంఘం దృష్టిలో ఆవిడొక పతిత. అయితే సంఘం తనసలా అనుకుందికి కారణమేమిటో ఆవిడకి తెలియదు. తెలుసుకుందుకు ప్రయత్నించదుకూడా. బహుశః అందువల్ల మరింత బాధేతప్ప ఉపయోగమేమీ ఉండదని ఆవిడ అభిప్రాయం అయ్యుండొచ్చు.

అయినా, ఎంత గుండె నిబ్బరం గలదైనా, ఆవిడదీ అందరిలాంటి మానవజన్మే అవడంవల్ల, అప్పుడప్పుడూ తటస్థపడుతూండే అసందర్భపు సంఘటనవల్ల అవమానాన్ని భరించలేక హృదయ దౌర్బల్యానికి గురౌతూ, కొన్నిపూటలో కొన్నిరోజులో అజ్ఞాతంగా అచేతనంగా, తన గుడిశలోనే వుండిపోతుందావిడ. బహుశః, ఆవిడ దుర్భర జీవితానికి మనశ్శాంతి కల్గించే సమయం అదేనేమో.

అయితే, అందుకూ అనేక కొత్త అపవాదుల్ని కల్పించి చెవులు కొరుక్కుంటూ వుంటారు, ఆ ఊరి అమ్మలక్కలందరూను. సాటి స్త్రీలైఉండీ, తన పరిస్థితి అర్ధంచేసుకోకుండ ఇటువంటి ప్రచారాలు చేస్తున్నందుకు ఎంతో నొచ్చుకుంటూ తనలో తనే కుమిలిపోతూ ఉంటుందావిడ అందుకే! మొదట్లో, నలుగురి వద్దా తన ఇబ్బందుల్ని వెళ్ళబోసుకుని గుండెబలువు కాస్త దింపుకుందామనీ, నలుగురికీ తన చేతనైన సాయంచేసి నాలుగుడబ్బులు సంపాదించు కుందామనీ, అనుకుని వెర్రిబాగుల తనంగా వెళ్తూండేదల్లా, ఆ వెళ్ళిన చోటల్లా వారుచేసే నిరసననూ, మోపే నీలాప నిందలనూ; సహించీ, సహించీ, ఇంక సహించలేక, ఇప్పుడింక ఎంత అవసరంవచ్చినా, నలుగురున్న చోటికి వెళ్ళడం అంటేనే వళ్ళుమాలిన భయం పట్టుకున్నందున, ఆ ప్రయత్నమే విరమించుకుందావిడ. అయినా అప్పుడు మాత్రం ఆ విమర్శలు తప్పాయా?

'చూశారర్రా, ముసలమ్మ, 'అన్నంలో పొడుం విసిరిపెట్ట మంటారా? అప్పడాలొత్తిపెట్ట మంటారా'— అంటూ కూలి పనికోసం కాళ్ళా వేళ్ళా పడి తిరుగుతుండే ఆవిడగారిప్పుడు ఎదుటపడ్డా కూడా మొహం తిప్పుకుని ఎలా వెళ్ళిపోతుందోనూ— అయినా, పట్నంది చింతకొమ్మ అయినపుడు ఇహ కూలిపనేం ఖర్మంతే దానికి'! అంటూ అందుక్కూ అనేక అపనిందలు పడెయ్యడమే కదా ఆవిడమీద!

ఆమధ్య ఇటువంటి చికాకులేనో వచ్చి కొన్నాళ్ళపాటు ప్రజలకంట పడకుండా వడున్న ఆవిడ, మళ్ళా ఈనాడే తిరిగికాలవకొచ్చింది. అప్పటి కప్పుడే కొందరమ్మలక్కలు అక్కడచేరి వేడివేడైన పుక్కిట పురాణాల్ని ఒకరి తరువాతొకరు వెళ్ళబోస్తున్నారు. అంతవరకూ తనూ ఆ కాల

క్షేపంతో పాల్గొని, పొద్దుపోతూవుండడం తప్పనిసరిగా, బలువైన నీళ్ళబిందెతో, మోసెడు ఎరబట్టుకొన్న భుజాని కెత్తుకుని గట్టుమీదకొచ్చిన ఒక పూర్వ సువాసిని, ఆవిణ్ణి అల్లంతదూరంలో చూడగానే, దబ్బున అన్ని సోపానాలు దిగి 'అడుగో నమ్రతా అవీ'! అంది, తడిచెంగు నోటికడ్డం పెట్టుకుంటూ ఆశ్చర్యంగా.

'నిజంగానే ? అయితే అదింకా ఇక్కడే తగులడుందన్న మాట' అంది, ఎత్తుకున్న నీళ్ళబిందెని మళ్ళా దింపేసి, నోటికి పదును పెట్టుకుంటూ ఇంకో నడివయస్సావిడ.

'హవ్వ? ఇదీ, ఆడవాళ్ళందరి పరువూ తీసి పారేసేందుకు పుట్టిన ఆడదర్రా!' అంది శాన్నాళ్ళకి మళ్ళా అటువంటి కాలక్షేపం దొరికినందుకు గుటకలు మింగుతూ కాస్త వయసుమళ్ళిన ముసలావిడ.

'బాగా చెప్పావ్! లేకపోతే, ఆరోజు జరిగిన గొడవకి మరొకర్తి గనక అయితే [illegible] చచ్చుండేదీపాటికి' అంది తన కసంతా తోముతున్న బిందెమీద చూపిస్తూ ఇంకోవిడ.

ఇలాంటి రేవంతా తనకి వినిపించేలాగా ఇలా ఆడిపోసుకోడం చూసి [illegible] మొదటిసారిగా మీద నింగివిరిగిపడిపోయినట్లా అవమానంతో కుంగిపోతూ. ఎలాగో నీళ్ళు ముంచుకుని బిందె భుజాని కెత్తుకుని ఇంటికెళ్ళిపోయిందావిడ.

'అయితే, తను విషంతిని చావాలా? ఎందుకూ? ఆ రోజు జరిగిన గొడవ! అసలేం జరిగిందా రోజున? ఇంటికి వచ్చి తనని తనే ప్రశ్నించుకుందావిడ.

ఔను, ఆరోజు, అంటే, పదిహేనురోజుల క్రితం సరిగ్గా, అదేరోజున, మిట్టమధ్యాహ్నం మంచినీళ్ళ బిందె పట్టుకు కాలవకొచ్చిందావిడ. ప్రతిరోజూ సీకట్నే కాలవలో స్నానం చేసి బిందెడునీళ్ళు పట్టుకెళితే మర్నాడు పొద్దున్నటివరకూ మళ్ళా అవసరంరాని ఆవిడకి, ఆరోజు ఖర్మం కాలక, బిందెలో బల్లిపడి చావడంవల్ల మళ్ళా, ఆ ఎటూకాని వేళ కాలవకి రావలసి వచ్చింది.

పోనీ, వచ్చేముట్టుకూ, అసలే వారి దృష్టిని చూసి అంతగా అనేకవిధాల అనుమానిస్తూంటే, అందుకు అనువుగా, అతనూ ఆ నడిమధ్యాహ్నంవేళ అక్కడికి స్నానానికి రావాలా?

ఆవిడొచ్చేసరికి, అవతలి గట్టున, గేదెల్ని కడుక్కుంటూన్న ఒకరిద్దరు పాలేళ్ళు కూడా తీరా అతనొచ్చే వేళకి, ఏదో అర్థంగా నవ్వుకుని ఈలలు కొట్టుకుంటూ, దబ దబా పశువుల్ని తోలుకుంటూ వెళ్ళిపోడం మూలాన్ని నిర్మానుష్యంగా వున్న ఆ మారుమూల, అతన్ని చూడ్డంతోనే, మనసులో ఏదో అర్థంకాని ఆనందం ఉరకలేస్తున్నా, నిజానికి నిలువునా కంపించిపోయిందావిడ.

అతనూ, అదే పరిస్థితిలో వున్నాడో ఏమో, మొదట మెట్టు దిగడానికి తటపటాయించినవాడల్లా, మళ్ళా ఎందువల్లనో నాలుగువేపులా ఓమారు పరకాయించి చూసి, దబ్బున ఆవిడ దగ్గరకొచ్చి, 'ఇందా, ఈ పువ్వుల్నే కదూ, ఆ రోజు బేరంచేసి కొనలేకపోయావూ?' అంటూ ఉత్తరీయం చెంగులో కట్టుకొచ్చిన సంపెంగలు తీసి ఆవిడ చేతులో పోశాడు.

ఒద్దనుకుంటూనే, వాటిన్నందుకుని, ఆనందంతో కళ్ళకద్దుకుని ధైర్యం చేసి ఓసారి అతనివేపు చూసిందావిడ.

ఎర్రని జీరలో, నిస్పృహగా, అంతర్యంలోని నిజాన్ని తెలియజేస్తూన్న అతని కళ్ళలోకి చూడగానే, ఆవిడ కళ్ళన్నీ చెమ్మగిల్లాయి.

ఇలా ఒకరి కళ్ళలో మరొకరు ఏవేవో విషయాలను చదువుకుంటూ వాళ్ళెంత సేపలా నిలబడ్డారో, చుట్టుముట్టిన జన సందడికి ఇద్దరూ ఉలిక్కిపడి యథాస్థితికి వచ్చారు.

ఆడా, మగా, దాదాపు ఓ పదిమంది, ఏదో వింత జంతువుల్ని చూసినట్టు వారివైపు చూస్తూ గట్టుమీద నించున్నారు. వారికి కొన్ని ఎడంగా, కాళ్ళు రెండూ మెలేసుకుని, కర్ర నానుకుని, బాలకృష్ణుడి పోజులో నిలబడి, 'దీని కంతటికీ కారకుణ్ణి నేనే సుమా!' అన్నట్టుగా సవిలాసంగా చూస్తున్నాడు ఇందాకటి పశుల కాపర్లలోని ఒకడు.

'ఏమండీ, మేష్టారుగారూ! అతనెంత పెద్ద కరణంగారి బావమరిదైనా, ఎంత బస్తీలో ఉద్యోగం వెలగబెట్టొచ్చినవాడైనా, నలుగురూ, నడయాడేచోట ఇంత తెగించడమా? ఛీ, సిగ్గు, శరం అక్కర్లేదూ మనిషికీ?'

'ఆ, అసలు మొగాళ్ళనే వాళ్ళు రోగానికి తగ్గ వాతపెట్టేసుంటే, కథ ఇందాకా వచ్చేదిటండీ! నా మాటెవరైనా లెక్కజేస్తేగా, అప్పుడనా.'

'ఆ, ఇవాళంటే, ఈ పాలివాళ్ళవల్ల దొరికిపోయారుగాని, అసలెన్నాళ్ళబట్టీ ఈ భాగవతం ఇక్కడ జరుగుతున్నాయో! ఎవరికెరుకా? ఇంతకీ, ఆ రామయ్యన్నట్టూ, మొదట్లోనే ప్రయత్నించి గడ్డి పెట్టకపోడం మనదే తప్పు.

'ప్రయత్నం చెయ్యలేదయ్యా! ఎప్పుడో గొడవలెత్తినా, ఆ బైరాగాడు వినిస్తేగా మరివాడికి, వీడికీ ఏమవుందోగాని—

'ఏం వుండటం ఏమిటీ, ఆ ముసలాడూ ఇతన్నూ ఏదో ఉద్యోగం వెలగబెట్టి పింఛను పుచ్చుకున్న వాళ్ళేటగా! అదీ వారిద్దరికీ చుట్టరికం! ఈ వ్యాఖ్యానాలన్నీ మొగవాళ్ళ మధ్య జరుగుతూన్నవన్న మాట.

'అయితేనేమాత్రం, దానికీ, దీనికీ ఏం సంబంధం? తప్పకుండా మరేదో వుండుంటుందీ రహస్యం, చాటునా ఇలా నాలిక పీక్కోకపోతే అడిగెయ్యరాదూ ఆయన్ని!'

'ఓసేరా, నీదసలు నాలుగు సంగతులూ అడిగేద్దామనే ఎప్పటికప్పుడు అనుకుంటూవుంటా, అయినా, అదే ఖర్మమోగాని, తీరా ఎదటపడే సరికి, ఒక్కమాటన్నా పెగల్దు ఎరికనా, ఎక్కడలేని పల్లమారిన వినయం వచ్చిపడుతుంది కదా, వెధవ పాడా!'

'దాన్నే, వర్చస్సం'టారు.

'అంటే, అందమనా?'

'ఏడ్చినట్టే వుంది తెలివి, వర్చస్సంటే అదొక విధమైన ఆకర్షణ. నీతి, నిజాయితీగల సత్పురుషుల మొహాల్లోనే మాత్రమే ఆ శక్తి వుంటుంది.'

'అంటే, ఈ మాసనాడి దగ్గరంత శక్తి ఉందంటావ్. అయితే, వాడు చెవ కోసుకొస్తున్న ఇతన్లోనూ ఆ శక్తుండాలనేగా అర్థం,' 'ఏడ్చినట్టు వుంది వెధవ విమర్శ.'

'ఈ యదార్థం రుజువౌతుందో, లేదో చూస్తూవుగా' ఇది యువకులమధ్య విమర్శ.

'అయినా, పట్టపగలూ, నడయాడేచోట నీళ్ళకిదేం పొయ్యేకాలమే? ఛీ, మొగవా-

# లోకంపోకడ

ఎలా అఘోరించినా, ఆడజన్మ దీనికైనా విడియం వుండొద్దూ ?

'దాని సిగ్గుచివడ. దానికి సిగ్గంటే కటే అసలూ, అయినా నల్లగా తారు మల్లే మొహం, మొహంనిండా మచ్చలూ, ఇంట్లో 'రంభవంటి' పెళ్ళాం వుండగా ఏం చూసి వలుస్తున్నాడంట దీన్ని.'

'ఆ, ఆ చేసుకున్నది చేత కాన్దయితే సరే, వెనకటికోసారి, మా వారిలాగే,వాళ్ళ దూరపు బంధు వొకావిడతో ఏదో సరదాగా సరసాలాడేసరికి, మరి పదిరోజుల్దాకా పొయ్యిలో అగ్గిపెట్టకుండా పుట్టింటి కెళ్ళి కూచుని.

'మరెప్పుడిలా ఇటువంటి పొరపాటు చెయ్యనే-' అని ఒకటికి నాలుగుసార్లు ఆయనచేత చెప్పించి, లెంపలు వేయించి గాని ఒదల్లేదనుకో నేను.'

'ఆఁ ఇవన్నీ అమ్మలక్కల మధ్య ప్రజా పీలు. ఏ వెర్రికుక్క లెలా అరుచుకుంటే మనకేం!' అన్నట్టు స్నానంచేసి తడిపంచెని రెండుచెంగులూ పట్టుకునిఎండేసుకుంటూ, ఇంటిదారి పట్టాడతను.

'ఇంతమందీ, ఇన్ని అనుకుంటూన్నా లక్ష్యం చెయ్యనంత ఒళ్ళ విసుర్రా? ఇతనికి! చూపిద్దాం మన మజా' అనుకుంటూ, ఏదో కూడబలుక్కుని, గబ గబా, అతన్ని దాటుకుంటూ ముందుకి వెళ్ళిపోయారు ఆ గుంపులోని కొందరు యువకులు.

'ఇదెక్కడి గ్రహచారమా !' అనుకుని దిగుల్తో దిగజారిపోతూ, బిండె భుజాన్నెత్తుకుని, వంచిన తలెత్తకుండా, ఇంటి దారి పట్టిందావిడ అప్పటికప్పుడే, దార్లో వున్న అతని ఇంట్లో ఏదో గొడవ జరుగుతూంది. ఆరిన పంచెని, పిండి పెడుతూ, శూన్యంలోకి చూస్తున్నట్టుగా, ఇవతల అరుగుమీద అతను నిలబడి ఉంటే, 'అయిందా శాస్తి' అన్నట్టుగా అతనివేపు కోర చూపులు చూస్తూ, పై కేమీ ఎరగనట్టుగా కరణంగారితో ఏవో మాట్లాడుతున్నారు ముందుగా పరుగులెత్తుకొచ్చిన ఆ యువకులిద్దరూను.

'అయ్యో, అయ్యో, ఆరుగురు పిల్లల తండ్రివైయుండీ, నీ కిదేం పోయేకాలమయ్యా ? హవ్వ,' రెండుచేతులా నోరు నొక్కుకుంటూ అంటూంది కరణంగారి తల్లి భుజాన్యాయాసం తీర్చుకుందుకు అరుగు మీద పడి దొర్లుతూన్నదల్లా దబ్బున లేచి కూర్చుంటూ.

'అంతంతలేసి బస్తీల్లో వున్నా, వీధుల్లో కెళ్ళారంటే వంచినతలెత్తడవేనాట్లోకూడా అలవాట్లేదే అమ్మా, ఆయనకీ మరి ననన్నా, పిల్లల్నీ గంగలో ముంచడానికి ఆ మాయదారి ముండ ఏం మందు చల్లిందో ఏవోగానీ,' అతని భార్యగాపల్ను లోపల్నుంచే కీచుగొంతుకతో ఏడుపురాగం పెట్టి అంటూంది.

'అయ్యో ఖర్మమా, ఒకవేళ నిజంగావే తను ద్రోహం చేస్తున్నదా,' మొద్దుబారిపోతున్న పాదాల్ని బలవంతంగా ఈడ్చుకుంటూ. ఎలాగో ఘటాన్నింటికి చేరేసి, నీళ్ళబిందె దింపి, మూలనున్న చింపిబొంత పరుచుకుని పడుక్కుని, కన్నీరు, మున్నీరుగా కార్చిందితను. ఎక్కణ్ణుంచొచ్చిందో అంత దుఃఖం! ఇన్నాళ్ళబట్టి, నిభాయించి పెట్టుంచిన హృదయ వేదనంతా కన్నీరు రూపంగా బయటకొచ్చి, చీర చెంగంతా తడిసి ముద్దచేసేశాక కొస్త గుండె బరువు తగ్గిందితనికి. అంతే ? ఆరోజు తడిసిన జుట్టుతో తల బరువెక్కి, దాని మీద తగిలిన జ్వరం పదిరోజులపాటు పడకపైనే పడుండి, నాలుగురోజుల క్రితం వరకూ మళ్ళా లేవనేలేదు తను

అయితేనేం, తన ప్రవర్తనని వేయి కళ్ళా పరీక్షించడంలో అంత శ్రద్ధచూపిన సంఘం, ఒకటికాదు, రెండుకాదు, ఏకంగా పదిరోజులంత జ్వరంతో వంటిమీద తెలివన్నా లేకుండా తను పడున్నప్పుడు, ఏ కొద్దిపాటి సహాయమైనా చెయ్యగలిగిందా? అసలీ పదిరోజులాయి అసలేమై పోయిందో ఎక్కడికి పోయిందో ననన్నా కనుక్కుందా? అగిలేదు. ఏదో బతికి లేచబట్టి గానీ, ఒకవేళ నిజంగా చచ్చిపోయుంటే కూడా, శవం కుళ్ళి దుర్గంధం బయల్దేరే దాకా, వీళ్ళెవరూ తొంగైనా చూసుండేవారు కారేమో కూడా !

అంత నిర్దాక్షిణ్యంగా ప్రవర్తించిన ఆ ప్రజలే ఇప్పుడు తను బతికి బయట పడగానే తప్పు లెంచడానికి మళ్ళా తయారూ !

అసలు, సంఘ సంస్కర్తలమంటూ అధికారాన్ని చెలాయించే ఈ మేకవన్నె పులులంతా, మన మతాచారాల పేరుచెప్పి తనవంటి వారందర్నీ మరింత నడివీధి పాల్చేయ్యడవే తప్ప, మానవహృదయాన్నర్థంచేసుకుని, ఏ పరిస్థితులవల్ల ఎవరెలా దిగజారవల సొచ్చిందోనన్న యధార్థాన్ని విస్మరించి, అన్యాయంగా అధోగతికి జారనున్న వారందరికీ చేయూత నిచ్చి ఆదుకుందావన్న సద్భావం ఏకోశానన్న ఉంటేగా ! ఇందుకే, వీళ్ళకంటే సంఘంలో వేరుస్థులుగా నిరసింపబడ్డ వాళ్ళు కూడా ఎంతో మేలని అనుకోవడం. మరి. దిక్కూ మొక్కూ లేకుండా పడున్న తనకే పదిరోజులూ తనకున్నంతలోనూ ఇంతగంజి తెచ్చిపోసింది, ఆ ఎదురుగుడిసెలో ఉండే పిల్లేగా ! వైష్ణవకులంలో పుట్టి, ఆ పడంగివాణ్ణి పెళ్ళిచేసుకుందనేగా ఆపిల్లని వాళ్ళంతా ద్వేషిస్తూంట! మరి దిక్కులేని పిల్లనిచేసి వీరందరూ దాన్నెత్తిన అన్యాయంగా వదేసిన అపవాదుల ఫలితంగా ఎవ్వరూ దాన్నిపెళ్ళాడకపోవడం మూలాన్న చేసుకుందుకు సిద్ధపడ్డ ఎవడో ఒకణ్ణి అదిచేసుకుంది. 'అమ్మ పెట్టా పెట్టదు. అడుక్కు తినానివ్వదు' అన్నట్టు వీళ్ళా ఆదరించక, ఆదరించినవాళ్ళనీ ఆశ్రయించక ఆపిల్ల ఎలా బ్రతకగలుగుతుందనో వీళ్ళ అభిప్రాయం ? ఇంతకీ, జాతి ఎద్దైతేనేం, గుణం ప్రధానంగానీ, పాపం చేసుకుంటూన్నది కూలిపనైనా 'జరంనోటికి బాగుంటది. ఈపండొల్చి నోట్లో వేసుకోండమ్మగారూ!' అంటూ ఈ పదిరోజులూ, రోజూ మందుతోబాటు ఓబత్తాయిపండూ తెచ్చిచ్చి తనకెలాఉందీ, ఏంకావాలో అన్నీ యోగక్షేమాలుచేసి మరీ ఇంటికెళ్ళికూడుతినేవాడు పాపం! అసలు తనకి, బాగాఎక్కువైన రెండురోజులూ, ఆపిల్లనిక్కడే వుండిపొమ్మని. జావకూడా చేసేగా కాచుకురావడం! నిజానికి మానవ జన్మంటే అదీ, ఇలా దొర్లుకుపోతూన్న ఆవిడ ఆలోచనల్ని పిల్లి పడదోసిన గిన్నె చప్పుడుతో అడ్డుకట్టింది. ఉలిక్కిపడిలేచి కూర్చుని, నాలుగుమూలల్లా చూసిందావిడ. నాలుగువేపులా బాగా చీకటిపడిపోయింది. అగ్గిపుల్ల సాయంతో కిరసనాయిలు బుడ్డి వెతుక్కుని వెలిగించింది, ఎర్రకిరతో కాల్తూన్న వత్తి చూడగానే బుడ్డితో

తీరనిదాయితెంతో తేజని తెలుసుకుందావిడ.

పడిలేచిన ప్రాణమేమో, కడుపులో బాగా ఆకలవుతూంది. లేచి చిలక్కొయ్యనున్న పంచిలో చెయ్యిపోనిచ్చి తడిమిచూసిందావిడ. పంచీ అట్టడుగున బియ్యంనూకలు జరజరా చేతికితగిలాయి. మరి తెచ్చుకున్న రెండుశేర్లల్లోనూ పావుశేరు ఆపిల్లకి బదులిచ్చిందాయె. మిగిలినవి, పదిరోజులకన్నా ఎక్కడొస్తాయినీ తనకి? అక్కడికీ ఒక్కరెండు రోజులు వాళ్ళ నూకల్తోనే జావకాచుకుంది కూడా ఆపిల్ల. ఏదీ, ఇవన్నీ తెచ్చింట్లో పడేసుకుని మంచాన్నబడింది గనక్కనీ, పాపం కులంలో కోపటిడ్డైనా వత్తిచ్చిన పందప్పుడాలకీ కూలిగింజలు బాగానే కొల్చిందావిడ. మళ్ళావచ్చి అట్టుకులుదంపిపెట్టమంది కూడా ఆరోజు. కత్తిపీటతో వెదురు దారు చివర్లు రెండుకోసి వాకిటివినాది తాటాకు చివర్లు తుంపి, వాట్లసాయంతో ఆనూకల్ని ఉడకేసుకుందావిడ. తీరా, పొజ్జఉడికేసరికీ, దీపంబుడ్డీ, రెపరెపా రెండుసార్లు ఎగిరి ఆరూర్కుంది చీకటిలో తిరిగేందుకు తలవాల్చుపడిపోయి వావిడ ఆధరువుకోసం అమూల ఈమూల ఓసారి వెతికింది. ఏనాడో, ఎవరో ఇచ్చిన పాత చింతకాయపచ్చడి కాస్తంత ఎండిపోయిన అరిటాకుతోసహా, కొబ్బరి చిప్పలో కనిపించింది. పొయ్యిలో కాలుతున్న వెదురుముక్క వెల్తుర్లో భోజనంకానిచ్చి చెంబెలోని గ్లాసెడునీళ్ళు త్రాగి, అంట్లగిన్నెలో ఇన్ని నీళ్ళపోసి మళ్ళావచ్చి బొంతమీద పడుకుంది. మళ్ళా ఆవిడ ఆలోచనల్లు గతంలోకి పరుగెత్తాయి. లేచికూర్చుని పొట్టలు పడిపోయున్న తనమెళ్ళో మాంగల్యాన్ని పైకితీసి చూసుకుంది.

అమ్మ కడసారపు కోరిక చెల్లించడం కోసం, అతి చిన్నప్పుడే బావకిచ్చి పెళ్ళిచేసారు తనని. తమవీధిలోనే ఒక్కగారింట్లో వుండి చదువుకుంటూండే బావ, ఈ మంగళసూత్రం ఇలా కొరికేశావన్న కోపంతోనేగా. 'నీ కెంతో ఇష్టమని, ఈ సంపంగి మొక్క తెచ్చానే కావీ' అంటూ బావ తనకోసమని స్వయంగా పెరట్లో నాటిన ఆ మొక్కని, తను ముట్టుకున్నంత మాత్రానికే ఆరోజంతగా పోట్లాడుతా! హు ఒదిన మడిగట్టుకున్నప్పుడన్నా తనువెళ్ళి, చద్దన్నంపెడితే ఎంతో పరదాగా కబుర్లుచెపుతూ తినేవాడల్లా, ఆసారి ఒదినవంట్లో బాగులేక తనుసాయానికి వెళ్ళినప్పుడు, ఆ నాలుగు రోజులూ బుంగమూతి పెట్టుకుని ప్రతి దానికీ వంకర్లెంచి పోట్లాడుతూ తనవెంత ఏడ్పించాడో!


అనలెప్పుడు పోట్లాడినా, వెంటనే తనని బ్రతిమాలే బావ, తనక్కడున్న నాలుగురోజులూ ఒకే మొండికేసు కూర్చోడం వల్లనే తనకి కోపమొచ్చి, ఆతరువాత పదివె వాళ్ళింటివేపే వెళ్ళడం మానుకుంది.

మళ్ళా శలవులొచ్చాయి ప్రతిసారి శలవులకీ బావకి సాయంకోసరం పాలేరు వాణ్ణి మాత్రమే పంపే మామయ్య, ఆ సారి బావ ఆ ఊర్లో చదువైపోయి వెళ్ళిపోతూండడంవల్ల సామాన్లకోసం రెండెడ్ల గూడుబండీని పంపించారు. నాన్నా, ఒదినాలేని సమయంచూసి 'నే నూరి కెళ్ళున్నాగానీ, నీకేం తెమ్మంటావో కావీ' అంటూ జ్వరంతో పడుకున్న తన దగ్గరకి ఎప్పట్లా చనువుగావచ్చాడు బావ.

'సంపంగి పువ్వులు బావా!' అంది. అత్తయ్యగారి పెరట్లో విరబూసే ఆ పువ్వుల్ని తల్చుకుంటూ తను.

'ఓ. చెట్టంతా, దులిపేసుకొచ్చి నీ ఒళ్ళో పోసేస్తాలే, ఏం?' అంటూ తలెగరేస్తూ వెళ్ళిపోయాడు బావ. అంతే. ఏ దుర్ముహూర్తాన్న తనా కోరికకోరిందో అప్పట్నుంచీ ఆ కోరిక తీరని కోరికగా తన హృదయంలో అలాగే నిల్చిపోయింది— నిస్పృహగా నిట్టూర్చి కొంతసేపు శూన్యంలోకి చూస్తూ కూర్చుందావిడ. ఆ నాటి నించీ జరిగిన సంగతులన్నీ ఆ కారు చీకట్లో నీడనీడలుగా ఆవిడ కళ్ళకి గోచరించసాగాయి.

ఆ వచ్చిన జ్వరం అలాగే మశూచిలోకి దింపి, తనని అందవికారిగా చేసెయ్యడమే కాకుండా, కాళ్ళ రెండూకూడా పడిపోయి ఎన్నేళ్ళ వైద్యం చేయించినా గుణం లేకపోవడంవల్ల పెద్దలంతా కలిసి బావకి మరోపెళ్ళిచేసేరు. ఆ పెళ్ళికి వప్పుకోవద్దని యిరుగుపొరుగు వారెంత చెప్పినా వినక, బావ సుఖం కోరుతూ సమ్మతం రాసిచ్చేసింది తను. ఆ. తేరాదు. నాన్న బ్రతికున్నాళ్ళా 'చేసుకున్న వాడెన్ని యాతనలు పెట్టినా సహించి పెద్దత్తయ్య ఎంతమంచి పేరు తెచ్చుకుందో చూశావో, కులపత్నంటే అలా ఉండాలమ్మా' అని చెప్తూంటే ఆ నీతియందు గురుంచి తన యిబ్బందులేవో తననుభవించేదిగాని, తన కాళ్ళు బాగయ్యాకకూడా 'మరిప్పుడు నిన్నేలుకుంటాడో, లేక మనోవర్తి





అందాల కురులు
మగువలకు
అందమైన సిరులు
# కేశవర్ధిని
మీ శిరోజాభివృద్ధికి తోడ్పడును




* సిద్ధముగా వాడుటకు కేశవర్ధిని రెడీ మిక్స్‌డ్ హేరాయిల్
* కేశవర్ధిని షాంపుతో కేశములను శుభ్రంగా సువాసనగావుంచుకోండి

తయారు చేయువారు:
**కేశవర్ధిని ప్రాడక్ట్సు**
మద్రాస్ - 14.



# లోకంపోకడ

ఇస్తాడో వెళ్ళి అడిగెయ్యవే అతణ్ణి' అని బంధువులంతా తన వెంట ఎగసన తోసినా, వినలేదు సరికదా, ఏదో ఒకఏర్పాటు చేస్తానంటూ అత్తయ్య వస్తే కూడా ససేమిరా తనకేమీ వద్దని తరిమేసి పైగా తనున్నట్టు మరెవ్వరికీ తెలియనియ్యవద్దని బావకి వ్రాసి వాగ్దత్తం తెప్పించుకుంది తను.

ఇంతకీ తనిన్నియాతనూ పడ్డది పిల్లల వాడైన బావకి తనవల్ల ఏ యిబ్బందీ ఉండకూడదనుకునిగానీ, పూట గడవడం కష్టమైపోతున్న తనకి డబ్బపరం లేకనా ? అందుకే పువ్వులమ్మిన వూళ్ళో పుల్లలమ్మ నిష్టంలేక, రెక్కల్ని నమ్ముకుని కడుపు చేత్తో పట్టుకుని ఈ ఊరొచ్చేసింది తను. ఏదో నలుగుర్ని మంచి చేసుకుని బతకొచ్చునని తనిక్కడకువస్తే — మరి ఇది తన మంచికే వచ్చిందో, చెడ్డకో వచ్చిందోగాని ముప్పైఏళ్ళ తరువాత నాటికి వేడు మళ్ళా బావ నిక్కడ చూడగల్గడం? దాంతోపాటు అర్థంగాని పాశం తన నతని వేపుకి లాగుతూండడం, అందు ఫలితంగా ఇద్దర్నీ ఊళ్ళోవాళ్ళాడిపోసుకుంటూండడం అన్నాబ్బు. ఇందువల్ల జరిగిన అల్లర్లు ఇన్నీ అన్నీనా? చివరికీ బాధలు పడలేక, తన బావాడులుకోలేక, అస్తమాను 'అతను నీకేమౌతాడు ?' అంటూ ఊసడిస్తూ అడిగే అమ్మలక్కలతో, 'అతడు నాకు పుస్తెకట్టిన భర్తవుతాడు' అని కుండ పగలగొట్టినట్టు చెప్పెయ్యాలని కూడా అనిపించేది కానీ చివర వరకూ వచ్చి, మళ్ళా ఈ కొత్తగా బావ సంసారంలో మరేం కొత్త గొడవలొస్తాయో భగవంతుడా' అనుకుని ఊరుకుంది తను. అసలు తన వాగ్దత్తం తీసుకోవడం పొరపాటైపోయింది.

ఇంతకీ, ఇందువల్ల భార్యాబిడ్డలు గల బావకే తనకన్నా, ఇబ్బం దెక్కువేమో కూడా, అందుకే ఆరోజు అన్యాయంగా తనసీ బావనీ కలిపి ఆవిడ అంతంత మాటలాడి పోసూంటే కూడా అపరాధిలా తలొంచాల్సొచ్చింది బావకి. హూ ఎన్నడో ముక్కుపచ్చలారని వయసులో, ఈ పుస్తె కట్టించుకున్నందుకు ఫలితం. ధర్మానికి కట్టుబడి జీవితాన్నంతా ఇలా వృథా చేసుకుని తను బతుకుతూంటే, ఈ గుడ్డిలోకం దృష్టిలో తను కులటగా కనిపిస్తూందా! ఇంకిలాకూడా బ్రతుకుతూండా? తను బలవంతంగా ఛావాలా ? ఛీ, ఏంజాతి ఏం నీతి...ఏవిటో, ఏనాడో వద్దనుకున్న ఈ సంఘంలో తనకేంపని ? తన బావసుఖం తన బావ శ్రేయస్సు ఏదో ఆ మార్గంతను ముఖ్యంగా చూసుకోవాలి గానీ! అందుకేం చెయ్యాలి ! అనిపిస్తుంటూ ఇన్నాళ్ళబట్టి ప్రశాంతంగా సాగిపోతున్నవాళ్ళ సంసారంలో ఇప్పుడు తనవల్లే ఇలా దుమారాలు లేవడం మొదలెట్టాయి గనక తను మళ్ళా వాళ్ళకెడ మైపోతే?' ఈ ఆలోచన తోచగానే, దిగ్గునలేచి, ఆచిరుచికట్లో తడుముకుంటూ, దబదబా తనకున్న చెంబూ ముంతా ఓగోనె సంచిలో పడేసి, గోడ కెండగట్టిన దింపి చీరవిప్పి పింజె పెడుతూ గుడిసె నాలుగుమూలలా చూసింది. అయితే, తనయింటినీ, ఈ ఊర్నీ, తన బావనీ వదిలి ఎక్కడికన్నా వెళ్ళిపోవాలా ? అమ్మయ్యో! తను బావని అప్పుడప్పుడన్నా చూసుకోకుండా ఉండలేదు, ఇంతకీ కళ్ళతో చూడ్డంతప్ప బావ దరిమిలాకీ తనెప్పుడన్నా వెళ్ళిందా ? చివరకు కొక్క మాటన్నా ఎప్పుడన్నా మాట్లాడిందా ? చేతుల్తో మొహం కప్పుకుని, చిన్నపిల్లలా ఏడ్చిందావిడ. ఒంట్లో నిస్త్రాణ, మనసులో వేదన కలిసి ఎంతసేపలా నిష్ప్రాణంగా ఉండిపోయిందో ఆవిడ, కోడికూత వినిపించగానే, ఉలిక్కిపడి మళ్ళా యథాస్థితికి వచ్చి బస్తా భుజాని కెత్తుకుని


**భద్రతకు,రక్షణకు ఫోల్డింగ్ 50షాట్ల పిస్టల్**
లైసెన్స్ అక్కర్లేదు. అమెరికన్ మోడల్. దొంగలు క్రూరమృగాలనుండి రక్షించుకోండి. పిక్నిక్ ప్రయాణములు నాటకాలకు ఉపయోగకరమైనది. ఆటోమెటిక్ 50 షాట్ల



ఏర్పాటుగలదు తేలికైనది. నిప్పురవ్వలు మిమ్ము అపాయంనుండిరక్షిస్తుంది. జర్మన్ మోడల్ నెం.99 50షాట్లతోధర; రు.15.50 వి.పి.పి. చార్జీలు రు2-50తో టుకేస్ రు3-50అదనం షాట్లువందకి రు5మిల్ట్రీజవానులకుజమీందార్లకు ప్రత్యేకతగ్గింపు.

ATLAS CO ( -16)
P. O. Box 1329 Delhi-6

కేసు మంటూండే తలుపుని మెల్లిగా దగ్గ రేసి. వాళ్ళ్ల వణుకుతుంటే, బిగువెక్కిన గుండెల్ని చేత్తో రాసుకుంటూ బయు ల్దేరింది. గబ గబా నడుస్తున్నదల్లా, తీరా కరణంగారి గుమ్మందాటబోతూంటే కాళ్ళింక కదలడం మానేశాయి. ఏం జరి గిందో, ఏమో! ఇంట్లో వాళ్ళంతా వెనక ముందువాలో కూడి ఏదో గాభరాపడుతూంటే, ఊళ్ళో వాళ్ళంతా ముందర వసారాలో నిల బడి తీవ్రంగా దేన్నిగురించో తర్కించు కుంటున్నారు. ఏసులుగా స్వంభానికి ఆనుకొని నిల్చున్న అతన్ని హాతవుగా వీధి లోకి తీసుకొచ్చి ఏదో అడుగుతున్నాడు ముసలాయన. ఓహో! దారి పొడుగున అందరూ ఇంత పెందరాళే మేలుకుందుకు కారణం ఇదా అనుకుంటూ గాభరాపడతూ వేరే మార్గంలేక, ఒద్దనుకుంటూనే గోడ వార నక్కిందావిడ. ఇంటి నొక్కనెవడైనా వచ్చాంగదా నని గావల్ను మామూలు స్థాయిలోనే మాట్లాడుకుంటున్నారు వాళ్ళిద్దరూ.

'చెప్పెయ్యి బాబూ, ఇన్నాళ్ళూ ఇంత యోగ్యుడనిపించుకున్న నువ్వూ, యిలా వర్తింపట్టడం ఏమీ బాగుండదు' అని మాట్లాడున్నాడు ముసలాయన.

'నన్ను నమ్ముకున్న మరొకరికి వాగ్దా త్తం ఇచ్చేయడంవల్ల తప్ప, దాచవలసిన రహస్యాలూ తలవంపులొచ్చే తప్పుదారులూ, నా కేమీలేవు. నామాట నమ్మండి', స్థిరంగా అంటున్నాడతను.

'పోనీ, ఇలాగవన్నా నీ భార్యకి చెప్పం డొచ్చుగా?'

'నేనే పాపం ఎరుగనే' అంటూ ఓసారి, రెండుసార్లు కాదు, లక్షసార్లు చెప్పాను. విధవలోకం, అబద్ధాల్ని నమ్మినంత త్వరగా నిజాన్ని నమ్మదే? లేకపోతే ఎవర్నో పేరంటాల్ని పెళ్ళాడ వెందుకు. బదులు పాపం ఆ కానమ్మనే పెట్టుకుని, ఆ నీరు, పసుపుకుంకం ఆవిడకే ఇస్తానే అంటే, దానికి వెయ్యి విలువలు పలవలూ అల్లి, నానారాద్ధాంతంచేసి చివరకి నూతులో దూకుతుందా? వెంటనే దిగ తియ్యబట్టిగాని, లేకపోతే పీనుగైపో యేవాళ్ళా? ఛీ, సారి అడదాన్ని చూస్తే ఇంత అలుసా దేనికి?'

'ఇలా చేయడం తప్పేననుకో, అయినా నువ్విలా విడిగా సంధించడం, సైగ...'

'అది తప్పేననుకోండి, అయినా దేవుడి సాక్షిగా ఆరోజు నేనలా చెయ్యాలని చెయ్య లేదు. తాతయ్య పోయాడంటే పొరుగూ రెళ్ళినవాణ్ణి, దహనక్రియల నిమిత్తంగా ఆగి, ఎలాగో సగందారి ఒచ్చాను గదా, మళ్ళా వెనక్కెందుకని నాలవ గట్టుంటే ఇలా వచ్చేసి స్నానం చేశాను. అనుకోకుండా ఆవిడ కనిపించింది. మన సులో ఏనాడో నాటుకుపోయిన మమత కారణంగా, సరిగ్గా సమయానికి దగ్గరున్న ఆ పువ్వుల్ని ఆవిడకిచ్చాను. అంతే!'

'అయినా, ఎంతన్నా పరాయాడదేనా?'

'కాదు, ఆవిడ నాకు పరాయిదెప్పటికీ కాదు. భాజామంత్రాల్తో, అగ్నిసాక్షిగా మంగళసూత్రం కట్టినవా...' ఆవేశంగా గట్టిగా అరిచేసినవాడల్లా అంతలో నాలిక్కొరుక్కుని ఊరుకున్నాడు అతని కేకలు వినగానే, ఇంట్లోవాళ్ళంతా హరి కేన్ లేంపుల్తోసహా ఇవతలికొచ్చి, బల్లిలా గోడకంటుకుపోయిన ఆవిణ్ణి స్పష్టంగా చూసేశారు, 'ఇదుగో, ఈ మహాదేవమ్మ తల్లి, నాకూతురి కాపరంలో నిప్పులు పోస్తూంట' అంటూ తీర్థయాత్రలు పూర్తిచేసుకుని ఆ సాయంత్రమే వచ్చిన అతని అక్కగారికి ఆవిణ్ణి చూపించింది కరణంగారి తల్లి, 'అలాగా!' అంటూ అనుమానంగా ఆవిణ్ణి పరీక్షగా చూసిన అతని అక్క, ఆవిడ చేతిలో కిందనున్న పెద్ద పుట్టుమచ్చ, ఉంగరాలజుట్టూ చూసి గుర్తుపట్టి 'అమ్మో, ఇది నా మరదలు కాదుట్రా' అంటూ గట్టిగా కౌగలించుకుని, 'ఇదుగోనే, నీ యింటికి మళ్ళా పెద్దదిక్కూ' అంటూ ఆవిణ్ణి తీసుకెళ్ళి ఆవిడ భర్తపక్కన కూర్చో పెట్టింది.

ఇక చెప్పాలా? అంతవరకూ ఆవిణ్ణి నానాకూతలూ కూసి దూషించిన ఆ ప్రజలే, ఆ నోళ్ళతోనే 'తన సవితి సుఖం కోసం తన కాపరం కూడా వదులుకుంది' అంటూ, నిజంగా ఇలాంటి ఉత్తమ ఇల్లాళ్ళుండబట్టే, ఈపాటన్నా భూమ్మీద నిలువగలుగుతుందేమోనమ్రా' అంటూ ఆనాటి నించీ ఛాపిస్తూ, ఇంట్లోవాళ్ళూ పై వాళ్ళూ కూడా ఆవిణ్ణి ప్రత్యక్షదైవం గానే పూజించసాగారు.

'ఇవాళ మానాడి పుట్టినరోజు గనక పార్వతిదేవిలాగ్గా మీరు ముందుగా అక్షతలు వెయ్యాలి.'

'ఎంతసేపైనాసరే, మీ రొస్తేనేగాని మా పిల్లని పెళ్ళికూతుర్ని చెయ్యము డోయ్!' అంటూ అదివరకల్లా తన ఎదురుగానే నిందించిన ప్రజలు ఇప్పుడు తనకిలా అగ్రాసనం ఇవ్వడం చూసి, లోకంపోకడ అంటే ఇదే గాబోల్ను అను కునేది తనలోతనే నవ్వుకుంటూ ఆవిడ. ●

